# **జోసిల్ లిమిటెడ్** (ది ఆంధ్ర సుగర్స్ లిమిటెడ్ వారి అనుబంధ సంస్థ)

Jocil

రిజిస్టర్డ్ కార్యాలయము : డోకిపర్రు 522438, గుంటూరు జిల్లా, ఆం.ప్ర.
ఫోన్ : **0863-2290190** ఫ్యాక్స్ : **0863-22900190** ఇ-మెయిల్ : **jocil@jocil.net** వెబ్‌సైట్ : **www.jocil.in**
సీఐయన్ : L28990AP1978PLC002260 జియస్‌టీ నెం: 37AAACJ5606L1ZF

## **బుక్ క్లోజర్ మరియు ఇ-ఓటింగ్ నోటీసు**

కంపెనీ యొక్క **43వ వార్షిక సర్వ సభ్య సమావేశము, బుధవారము, 22 సెప్టెంబరు, 2021 మధ్యాహ్నము 3.30 గంటలకు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయము వద్ద**, రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఉన్న సభ్యులకు ఇ-మెయిల్ ద్వారా, మిగతా సభ్యులకు వారి రిజిస్టర్డ్ చిరునామాలకు పుస్తక రూపములో అనుమతించిన విధానము ద్వారా 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన 43వ వార్షిక నివేదికతో పాటు పంపిన సర్వ సభ్య సమావేశపు నోటీసులో తెలియజేసిన విషయాల నిమిత్తం **జరుగును**. కంపెనీ సభ్యులు క్రింద తెలిపిన విషయాలు గమనించవలెను.

1. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 91 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 42 ప్రకారం సభ్యుల రిజిష్టర్ మరియు వాటా మార్పిడి పుస్తకాలు శనివారం, 11 సెప్టెంబరు, 2021 నుండి శనివారం 18 సెప్టెంబరు, 2021 వరకు (రెండు రోజులు కలుపుకొని) వార్షిక సర్వ సభ్య సమావేశం నిమిత్తం మూసివేయబడును.
2. **వార్షిక సర్వ సభ్య సమావేశానికి హాజరై ఓటు వేసే అర్హత కలిగిన ప్రతి సభ్యునికి తన బదులుగా హాజరై ఓటు వేయడానికి ప్రాక్సీని నియమించుకొనే హక్కు ఉంది. మరియు అటువంటి ప్రాక్సీ కంపెనీలో సభ్యుడు కానవసరం లేదు.** ఒక వ్యక్తి కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించకుండా వాటాలు కలిగియున్న 50 మంది సభ్యుల తరపున మాత్రమే ప్రాక్సీగా వ్యవహరించవచ్చు. కంపెనీ మొత్తం వాటా మూలధనంలో 10 శాతానికి మించిన వాటాలు కలిగియున్న సభ్యుడు ఒక్కరిని మాత్రమే ప్రాక్సీగా నియమించుకోవచ్చు, అయితే అటువంటి వ్యక్తి మరే ఇతర సభ్యుని తరపున ప్రాక్సీగా వ్యవహరించకూడదు. పూర్తి చేసి సంతకం చేసిన ప్రాక్సీ ఫారాన్ని సమావేశం ప్రారంభమయ్యే సమయానికంటే 48 గంటల ముందు కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద డిపాజిట్ చేయవలెను. కంపెనీలు మరియు సొసైటీలు మొదలగు వాటాదార్లు సమర్పించే ప్రాక్సీ ఫారాలతో పాటు సంబంధిత తీర్మానం అధికార నకలుని తప్పనిసరిగా జతచేయవలెను.
3. సర్వ సభ్య సమావేశం నోటీసుతో పాటు 43వ వార్షిక నివేదిక సభ్యులందరికీ పంపించడం 24 అగస్టు, 2021 నాటికి పూర్తి అయినది. నోటీసు కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ అయిన www.evotingindia.com లో అందుబాటులో ఉంచడమైనది.
4. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 108 మరియు సెబి లిస్టింగ్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 44 ప్రకారం కంపెనీ సభ్యులకు, సర్వ సభ్య సమావేశంలోని తీర్మానాలపై తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి వీలుగా, రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించడమైనది. అయితే ఇ-ఓటింగ్‌లో పాల్గొనడం తప్పనిసరికాదు.
5. **రిమోట్ ఇ-ఓటింగ్ 19 సెప్టెంబర్ 2021 ఉదయం 9.00 గంటలకు ప్రారంభమై 21 సెప్టెంబర్, 2021 సాయంత్రము 5.00 గంటలకు ముగుస్తుంది. ఆ తరువాత ఇ-ఓటింగ్ అందుబాటులో ఉండదు.**
6. ఇ-ఓటింగ్ నిమిత్తము **కటాఫ్ తేదీ 15 సెప్టెంబర్ 2021** , కటాఫ్ తేదీ అయిన 15 సెప్టెంబర్ 2021 నాటికి సభ్యులకున్న ఈక్విటీ వాటాల ఆధారంగా వారి ఇ-ఓటింగ్ హక్కులు పరిగణలోనికి తీసుకోవడం వలన, ఆనాటికి కంపెనీలో ఈక్విటీ వాటాలున్న సభ్యులందరూ వారి ఓటు హక్కును ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకోవచ్చు.
7. సర్వ సభ్య సమావేశం నోటీసు పంపించడం పూర్తి అయిన తేదీ తరువాత సభ్యులై, కటాఫ్ తేదీ అయిన 15 సెప్టెంబర్ 2021 నాటికి ఈక్విటీ వాటాదారులుగా ఉన్నవారు, ఇ-ఓటింగ్ సూచనలలో తెలియజేసిన విధంగా వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఎంటర్ చేయడం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఒకవేళ వారు ఇ-ఓటింగ్ కోసం CDSL లో రిజిస్టర్ అయ్యుంటే, వారు తమ ప్రస్తుత యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చును. వారు తమ పాస్‌వర్డ్‌ను మర్చిపోతే www.evotingindia.com లో ఉన్న “Forgot User Details/Password” ద్వారా పాస్‌వర్డ్‌ను మార్చుకోవచ్చును.
8. సర్వ సభ్య సమావేశానికి హజరైన సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా పోల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ సౌకర్యం కల్పించబడును.
9. సర్వ సభ్య సమావేశం నోటీసులో కంపెనీ వెబ్‌సైట్ www.jocil.in లో మరియు ఇ-ఓటింగ్ ఏజన్సీ వెబ్‌సైట్ www.evotingindia.com లో ఇ-ఓటు వేసే విధానం/సూచనలు తెలియజేయబడినవి.
10. ఒక్కసారి సభ్యులు వారి ఓటు హక్కు పైన తెలిపిన విధంగా ఇ-ఓటింగ్ ద్వారా వినియోగించుకుంటే సర్వ సభ్య సమావేశంలో ఆ ఓటును మార్చడంగాని లేదా పోల్ జరిగినప్పుడు వారి ఓటును మళ్ళీ వినియోగించడం గాని కుదరదు. కానీ ఆ సభ్యులు సమావేశానికి హాజరై అందులో జరిగే చర్చల్లో పాల్గొనవచ్చు.
11. ఇ-ఓటింగ్ సంబంధించిన ఫిర్యాదులకు భాద్యులు : శ్రీ కె. రఘురామ్, సెక్రటరీ & డి.జి.యమ్ (ఫైనాన్స్) (సి.ఎఫ్.ఒ). వారిని పైన తెలిపిన అడ్రస్, ఫోన్, ఫాక్స్ లేదా ఇ-మెయిల్ ద్వారా సంప్రదించవచ్చు.

బోర్డు ఉత్తర్వు ప్రకారం
**జోసిల్ లిమిటెడ్**
**జె. మురళీ మోహన్**
**మేనేజింగ్ డైరెక్టర్**

స్థలం: డోకిపర్రు
తేది :24-08-2021